రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 211 గురువారం 07-08-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-




## 31న చైనాకు మోడీ

పధాని నరేంద్రమోదీ ఈ ఆగస్టు 31 నుంచి చైనాలో పర్యటించనున్నారు. ఆగస్టు 31,సెప్టెంబర్ 1 తేదీల్లో జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్రసభలో ప్రధాని పాల్గొంటారు. 2019 తర్వాత ప్రధాని చైనాలో పర్యటించడం, ముఖ్యంగా 2020లో గల్వాన్ లోయలో ఘర్షణ తర్వాత ఆ దేశంలో పర్యటించడం ఇదే ప్రథమం. మోదీ చైనాలోని తియాంజిన్ ను సందర్శిస్తారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బ్రిక్స్ దేశాలను టార్గెట్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ చైనా పర్యటన ప్రత్యేకత సంతరించుకుంది. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్రసభకు హాజరయ్యేముందు ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్ ను సందర్శించనున్నారు. టోక్యోలో జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిడాతో కలిసి. భారత %-% జపాన్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా చైనా వెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి.

## ఎంఎల్‌సి కవిత అమెరికా ప్రయాణానికి కోర్టు అనుమతి



హైదరాబాద్: బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అమెరికా ప్రయాణానికి ఢిల్లీ కోర్టు అనుమతినిచ్చింది. ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 2వరకు కవిత అమెరికాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో తన పాస్‌పోర్టు విడుదల చేయడంతో పాటు విదేశీ ప్రయాణానికి అనుమతినివ్వాలని కోరుతూ ఆమె రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి వినయ్ సింగ్ 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికి జీవించే హక్కు ఎంతో ముఖ్యం. అదే సమయంలో అవసరాల రీత్యా విదేశీ ప్రయాణాలు కూడా అందులో భాగం. ఈ హక్కును అనుభవించడానికి పిటిషన్‌దారును ఎందుకు దూరం చేయాలి. అన్ని రకాలుగా బేరీజు వేసుకున్న తర్వాత, అందులో పిటిషన్‌దారు ఇప్పటికే బెయిల్‌పై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నాం' అని వ్యాఖ్యానించారు. అంతకుముందు

# ఉత్తరకాశీ విలవిల

### పేకమేడల్లా కుప్పకూలిన భవనాలు.. కొట్టుకుపోయిన జనం!



ఉత్తరాఖండ్‌లో కుండపోత వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఉత్తర కాశీలో వరదల కారణంగా ఓ గ్రామం తుడిచిపెట్టుకుపోయింది. వరదల ధాటికి ఇళ్లు, హొటళు కుప్ప కూలిపోయాయి. అనేకమంది గల్లంతయ్యారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరద బీభత్సం తీవ్ర విషాదాన్ని నింపింది. అకస్మాత్తుగా ముంచెత్తిన వరదల్లో నలుగురు చనిపోగా.. 60-70 మంది వరకు వరదల్లో చిక్కుకుపోయినట్లు సమాచారం. ఇప్పటి వరకు సహాయక బృందాలు 12 మంది మృతదేహాలను వెలికి తీశాయి. మిగతా వారి కోసం గాలిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.వరదల్లో హర్షిల్‌లోని సైనిక శిబిరం కొట్టుకుపోయిగా.. 10 మందికిపైగా జవాన్లు గల్లంతయ్యారు. అయితే ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతోంది. వరదల్లో గల్లంతైన వారి గురించి ఇంకా పూర్తి స్థాయిలో కచ్చితమైన సమాచారం లేదంటున్నారు అధికారులు. ఒక్కసారిగా విరుచుకుపడ్డ బురదతో కూడిన వరద.. కింద ప్రాంతంలోని ధరాళీ గ్రామం వైపుకు దూసుకొచ్చింది. వరద ధాటికి 3, 4 అంతస్తుల భవనాలు సైతం పేక మేడల్లా కూప్పకూలిపోయాయి. వరద ధాటికి కొట్టుకుపోయాయి. వరద తాకిడికి గ్రామంలో 20-25 హెటళ్లు, హెూంస్టేలు కూడా కొట్టుకుపోయాయి.వరదల్లో హర్షిల్‌లోని సైనిక శిబిరం కొట్టుకుపోయిగా.. 10 మందికిపైగా జవాన్లు గల్లంతయ్యారు. అయితే ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతోంది. వరదల్లో గల్లంతైన వారి గురించి ఇంకా పూర్తి స్థాయిలో కచ్చితమైన సమాచారం లేదంటున్నారు అధికారులు. ఒక్కసారిగా విరుచుకుపడ్డ బురదతో కూడిన వరద.. కింద ప్రాంతంలోని ధరాళీ గ్రామం వైపుకు దూసుకొచ్చింది. వరద ధాటికి 3, 4 అంతస్తుల భవనాలు సైతం పేక మేడల్లా కూప్పకూలిపోయాయి. వరద ధాటికి కొట్టుకుపోయాయి. వరద తాకిడికి గ్రామంలో 20-25 హెటళ్లు, హెూంస్టేలు కూడా కొట్టుకుపోయాయి.వరదలపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సీఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్‌లో సూచించారు. సహాయక చర్యల కోసం 150 మంది సైనికులను సంఘటనా స్థలానికి పంపినట్లు ఆర్మీ వెల్లడించింది.ఆకస్మిక వరదలపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

మిగతా 2లో

ఒక్కసారిగా క్లౌడ్ బరస్ట్. ఒక్కసారే పది సెంటీమీటర్ల వర్షపాతం. ఆకాశానికి చిల్లుపెడితే కురిసిన కుండపోత. ఆతర్వాత ఎప్పుడూ కనీ వినీ ఎరుగనీ విపత్తు.. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీ గ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకుపోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో క్లౌడ్ బరస్ట్ అయింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి పెద్ద ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. అందమైన గ్రామం ఇప్పుడు మట్టి దిబ్బను తలపిస్తోంది. ఉత్తరాఖండ్‌లో కుండపోత వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఉత్తర కాశీలో వరదల కారణంగా ఓ గ్రామం తుడిచిపెట్టుకుపోయింది. వరదల ధాటికి ఇళ్లు, హెూటళ్లు కుప్ప కూలిపోయాయి. అనేకమంది గల్లంతయ్యారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరద బీభత్సం తీవ్ర విషాదాన్ని నింపింది. అకస్మాత్తుగా ముంచెత్తిన వరదల్లో నలుగురు చనిపోగా.. 60-70 మంది వరకు వరదల్లో చిక్కుకుపోయినట్లు సమాచారం. ఇప్పటి వరకు సహాయక బృందాలు 12 మంది మృతదేహాలను వెలికి తీశాయి. మిగతా వారి కోసం గాలిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.



## సిఎం భాష మార్చుకోవాలి

ప్రతిపక్షాలను తిట్టడం మానుకోవాలి చేసిన అభివృద్ధిని చెప్పుకోవాలి ఇప్పటికీ తెలంగాణను దోచుకుంటున్న ఆంధ్ర కాంట్రాక్టర్లు ఇంకా మూడున్నరేళ్లే రేవంత్ సిఎంగాఉండేది అందరమూ కలిసి కృషి చేస్తేనే కాంగ్రెస్‌కు అధికారం కమిషన్లను నియమిస్తూకాలయాపన చేస్తున్న రేవంత్ కాంగ్రెస్ ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలనవ్యాఖ్యలు డికె శివకుమార్‌తో భేటీ వివరణ కోరుతానన్న క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రవిమన తెలంగాణ/హైదరాబాద్/ప్రత్యేక ప్రతినిధి: మంత్రి పదవి రాలేదని తీవ్ర అసంతృప్తితో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన భాషను మార్చుకోవాలంటూ తీవ్ర స్థాయి లో మండిపడ్డారు. ప్రతిపక్షాలను తిట్టడం మానుకోవాలని, రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు చెప్పాలని ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ సూచించారు. 20 మంది సీమాంధ్ర కాంట్రాక్టర్లు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి ఇచ్చే విషయంలో లోగడ పార్టీ అధిష్ఠానం హామీ ఇచ్చిందని, అయితే ఈ విషయం తన సోదరుడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియదని అన్నారు. ఇంకా మూ డున్నర సంవత్సరాలు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తర్వాత ఎవరనేది చూద్దాం అని ఆయన వ్యాఖ్యానించారు. అందరమూ కలిసి కృ షి చేసిన ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా విషయంలో నది దాటేంత వరకూ ఓడ మల్లన్న, దాటిన తర్వాత బోడ మల్లన్న అన్న చందంగా వ్యవహారించడం భావ్యం కాదన్నారు. ఇదిలాఉండగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై పిసిసి క్రమశిక్షణా సంఘం చైర్మన్, ఎంపి మల్లు రవి స్పందిస్తూ ఈ వ్యాఖ్యలపై వివరణ కోరుతామని చెప్పారు.తనకు మంత్రి పదవి కావాలనుకుంటే లోగడ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వచ్చేదని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ అధికారం కోల్పోయి అసహనంతో ఉందని ఆయన విమర్శించారు. శాసనసభ సమావేశాలకు హాజరుకాని ప్రతిపక్ష నేత, బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు తొలుత తన ప్రతిపక్ష హెూదాకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిషన్లను నియమిస్తూ కాలాయాపన



## సిఎస్‌కు హక్కుల కమిషన్ నోటీసులు

హైదరాబాద్: పుష్ప2 మూవీ సంధ్య థియేటర్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. పుష్ప పీవ్యూ షో ఘటనపై మానవ హక్కుల కమిషన్ విచారణ చేపట్టింది. విచారణలో కమిషన్ సీరియస్‌గా స్పందించింది. పుష్ప ఘ టనకు సంబంధించి చీఫ్ సెక్రటరీకి (సిఎ స్) షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు వెల్లిడించింది. పుష్ప ఘటనలో చనిపోయిన బాధితులకు ఐదు లక్షల రూపాయలు పరి హారం చెల్లించాలని

మిగతా 2లో

## గాంధీ కుటుంబం అనుగ్రహం కోసమే..



హైదరాబాద్ : ఢిల్లీలోని జంతర్‌మంతర్ లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు గాంధీ కు టుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో రేవంత్‌రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారనేది స్పష్టం గా అర్థమవుతోందన్నారు. 31 నిమిషాల రేవంత్ రెడ్డి ప్రసంగంలో 50 శాతానికంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని తెలిపారు. బిసి రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని, దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ దేనని, అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టి సారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప అది చేయలేక, బట్టకాల్చి బిజెపి మీద వేస్తానంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బిసిల సంక్షేమానికి ఐదేళ్లలో లక్షకోట్లు ఇస్తామని చెప్పారని, దీని ప్రకారం ఇప్పటికే కనీసం 40 వేల కోట్లు ఇవ్వాలని, కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేయాలి, కానీ ఈ దిశగా ఒక్క అడుగు కూడా ముం దుకు పడలేదని ఆరోపించారు.

రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బిసి వర్గాన్ని వదలకుండా అందరినీ నిట్టనిలువు నా మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర అవుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి, కానీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాక్షేత్రంలో వ్యతిరేకత బయటపడుతుందని గ్రహించి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప మీకు బిసిలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదనేది తెలంగాణ బిసి సమాజానికి అర్థమైందన్నారు. అక్కడ ధర్నా చేస్తే ఎవరూ పట్టించుకోరని ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని విమర్శించారు. ముందుగా అశాస్త్రీయమైన సర్వే చేసి, బిసిల సంఖ్యను తగ్గించారన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి బిసిలను మోసం చేస్తున్నారని విమర్శించారు. నాడు బిఆర్ఎస్ చేసిన తప్పులనే నేడు కాంగ్రెస్ కొనసాగిస్తోందని ఎద్దేవా చేశారు. వరుసగా మూడు ఎన్నికల్లో దారుణ ఓటమి, కనీసం వంద సీట్లు కూడా దాటని పరిస్థితి, రోజురోజుకూ ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న వ్యతిరేకత, మధ్య అధికారం గురించి కాంగ్రెస్ పగటి కలలు కంటోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.



## యూరియా ఇవ్వండి

- ఏప్రిల్‌జులై వరకు కేటాయించిన దానికన్నా తక్కువ సరఫరా
- తక్షణమే ఆ లోటును భర్తీచేయండి
- కేంద్ర మంత్రి నడ్డాకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

# ఉత్తరకాశీ విలవిల..



చేశారు. సహాయక చర్యల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సీఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్‌లో సూచించారు. సహాయక చర్యల కోసం 150 మంది సైనికులను సంఘటనా స్థలానికి పంపినట్లు ఆర్మీ వెల్లడించింది. ఉత్తరకాశీలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్‌గఢ్‌లో నీటి మట్టం అంతకంతకూ పెరుగుతోంది. వరదల వల్ల ఇప్పటికే చాలా మంది ప్రజలు దిగ్బంధంలో ఉన్నారు. పరిస్థితి భయానకంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు సూచించారు. ఉత్తరకాశీలోని హర్సిల్ ప్రాంతంలోని ఖీర్‌గఢ్‌లో నీటి మట్టం అంతకంతకూ పెరుగుతోంది. వరదల వల్ల ఇప్పటికే చాలా మంది ప్రజలు దిగ్బంధంలో ఉన్నారు. పరిస్థితి భయానకంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు సూచించారు. మరోవైపు ఉత్తరకాశికి 20 కి.మీ ముందు నలు పానిలో పెద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీని కారణంగా పర్వతం నుంచి భారీ శిథిలాలు రోడ్డుపై పడి రాకపోకలు బంద్ అయ్యాయి. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. రక్షణ కోసం ధరాలికి వస్తున్న %ుధీ% జవాన్లు మనేరి సమీపంలో చిక్కుకున్నారు.
మరోవైపు ఉత్తరకాశికి 20 కి.మీ ముందు నలు పానిలో పెద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీని కారణంగా పర్వతం నుంచి భారీ శిథిలాలు రోడ్డుపై పడి రాకపోకలు బంద్ అయ్యాయి. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. రక్షణ కోసం ధరాలికి వస్తున్న %ుధీ% జవాన్లు మనేరి సమీపంలో చిక్కుకున్నారు.
. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. రక్షణ కోసం ధరాలికి వస్తున్న %ుధీ% జవాన్లు మనేరి సమీపంలో చిక్కుకున్నారు.
. భట్వారీలో దాదాపు 150 మీటర్ల రోడ్డు కొట్టుకుపోయిందని, దీని కారణంగా రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో అనేక బృందాలు మార్గమధ్యలో చిక్కుకున్నాయి. రక్షణ కోసం ధరాలికి వస్తున్న %ుధీ% జవాన్లు మనేరి సమీపంలో చిక్కుకున్నారు.
ఆగస్టు 10 వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో స్థానికులు, పర్యాటకులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. కొండ చరియలు విరిగిపడే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆగస్టు 10 వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో స్థానికులు, పర్యాటకులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. కొండ చరియలు విరిగిపడే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు.

**28 మంది కేరళ పర్యాటకులు ఏమయ్యారు..?**

%ఉత్తరాఖండ్ మెరుపు వరదల సమయంలోనే 28 మంది పర్యాటకులు జాడ తెలియకుండా పోవడం కలవరపెడుతోంది. వీరంతా కేరళ వాసులే. అయితే వీరిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడ్డారు. మరో 8 మంది కేరళలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు. వరదలు ముంచెత్తి సమయంలో వారంతా గంగోత్రికి వెళు న్నట్లు సమాచార ఉందని, అయితే ప్రస్తుతం ఎవరూ కాంటాక్ట్‌లో లేకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. వారు వెళ్లే మార్గంలో కొండ చరియలు విరిగిపడడంతో క్షేమ సమాచారంపై గందరగోళం ఏర్పడింది. అందరూ ఎక్కడైన చిక్కుబడిపోయారా? ఫోన్‌లు స్విచ్ఛాఫ్ అయ్యాయా? అనేది అయోమయంగా ఉంది. వీరంతా ఓ ట్రావెల్ ఏజెన్సీ ద్వారా అక్కడికి వెళ్లారు.

# యూరియా ఇవ్వండి


హైదరాబాద్: రాష్ట్రంలో యూరి యా లోటు తీర్చాలని, క్రూడ్ పామాయిల్ ఆయిల్ పై దిగుమంతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం పార్లమెంటులో ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డితో కలసి కేంద్ర మంత్రులు జెపి నడ్డా, నిర్మాలా సీతారామన్‌లను కలుసుకుని విజ్ఞ ప్తి చేశారు. ఆగస్టు నెల కేటాయింపులు, ఏప్రిల్ నుంచి జూలై వరకు ఏర్పడిన యూరియా లోటు ను ఆగస్టు నెలతో కలిసి సరఫరా చేయాలని కేంద్ర మంత్రి నడ్డాను కోరారు. అదేవిధంగా క్రూడ్ పా మాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మంత్రి తుమ్మల సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 10.9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు మాత్రమే అందుబాటులో ఉ న్నాయని, యూరియా సరఫరాలో ఆలస్యం అయి తే రైతాంగం ఇబ్బందులు పడే అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. కేం ద్రం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిన కోటాను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఏప్రిల్ నుంచి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఏర్పడిన కొరత 2.10 లక్షల మెట్రిక్ టన్నులను కలుపుకుని ఆగస్టులో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కలుసుకున్న సందర్భంగా మంత్రి తుమ్మల క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 16.5 శాతానికి తగ్గించడం వల్ల ఆయిల్ పామ్ గెలల ధర తగ్గడంతో పాటు కేంద్రం నిర్ణయం ఆయాల్ పామ్ సాగు ప్రోత్సాహకానికి గుదిబండగా మారిందని విచారం వ్యక్తం చేశారు. ఇంతకు ముందే దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 44 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిన విషయాన్ని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుతం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రాలు రైతాంగానికి ప్రోత్సాహకాలు కల్పిస్తున్నాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దిగుమతిసుంకం పెంపుదల అంశాన్ని మరోసారి సమీక్షించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకంలో దేశంలోనే తెలంగాణ ఆయిల్ ప్లాంటేషన్ లో తొలిస్థానంలో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ కోసం చేస్తున్న కార్యక్రమాలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించారు.

# వెలుగులోకి 'సృష్టి' రహస్యాలు



యూనివర్సల్ సృష్టి కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన పిల్లలు లేని దంపతులను సరోగసి పేరుతో మావన అక్రమ రవాణాకు పాల్పడడంతో గోపాలపురం పోలీసులు సృష్టి యజమానురాలు డాక్టర్ నమ్రతపై కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు ఇప్పటి వరకు తొమ్మిది మంది ఏజెంట్లతో పాటు 26మందిని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా డాక్టర్ నమ్రత, సంతోషి, కల్యాణిని కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు పలు విషయాలు తెలుసుకున్నారు. నమ్రత నుంచి మరిన్ని విషయాలు తెలుసుకునేందుకు కస్టడీకి మరోసారి ఇవ్వాలని గోపాలపురం పోలీసులు సికింద్రాబాద్ కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. సరోగసి పేరుతో పేరుతో పేద దంపతులకు డబ్బులు ఇచ్చి పిల్లలను కొనుగోలు చేసి పిల్లలు లేని దంపతులకు రూ.30 నుంచి 50లక్షలకు విక్రయించిన నమ్రత, ఇప్పటి వరకు 70 నుంచి 80మందిని విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది. పిల్లలను విక్రయించి దాదాపుగా రూ.24కోట్ల వరకు కొల్లగొట్టినట్లు తెలిసింది. వారి వివారాల కోసం ఆరా తీయగా ఎలాంటి రికార్డులు లేవని, దంపతుల అడ్రస్‌లు లేవని చెప్పినట్లు తెలిసింది. వివిధ ప్రాంతాల నుంచి డబ్బులకు పిల్లలను కొనుగోలు చేసి విక్రయించినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నట్లు తెలిసింది. నమ్రత వద్దకు వచ్చిన వారి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ముందస్తు ప్లాన్‌లో భాగంగానే నమ్రత వీరికి సంబంధించిన రికార్డులు మెయిన్‌టేయిన్ చేయనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తన వ్యాపారం కోసం ఎపిలోని విజయవాడ, విశాఖపట్టణం, రాజమండ్రి, ఒడిషా రాష్ట్రంలోని భువనేశ్వర్, హైదరాబాద్‌లో మహిళా ఏజెంట్లను నియమించుకుని దందా చేసినట్లు తెలిసింది. గతంలో తొమ్మిది మందిని అరెస్టు చేసిన పోలీసులు బుధవారం ఆరుగురు ఏజెంట్లను అరెస్టు చేశారు. నగరానికి చెందిన ఓ జంట వద్ద కూడా నమ్రత పిల్లల కోసం రూ.24లక్షలు వసూలు చేసినట్లు తెలిసింది. ఈ బాధితులు గోపాలపురం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. కస్టడీ పూర్తి కావడంతో కల్యాణి, సంతోషిని గాంధీ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించి సికింద్రాబాద్ కోర్టులో హాజరుపర్చారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు. సృష్టి కేసులో ఏ16గా ఉన్న డాక్టర్ విద్యుల్లతకు సికింద్రాబాద్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు పారిపోయేందుకు యత్నిస్తుండగా గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు.
సికింద్రాబాద్‌కు చెందిన ఓ సీనియర్ వైద్యురాలి లెటర్ హెడ్‌ను ఉపయోగించుకుని డాక్టర్ నమ్రత మందులు, ఇంజక్షన్లు రాసినట్లు బయటికి వచ్చింది. ప్రముఖ ఆస్పత్రి, రిసెర్చ్ సెంటర్‌లో పనిచేస్తున్న వైద్యురాలి లెటర్ హెడ్‌ను ఉపయోగించిన విషయం సదరు వైద్యురాలికి తెలియడంతో ఒక్కసారిగా షాక్‌కు గురైనట్లు తెలిసింది. వెంటనే గోపాలపురం పోలీసులకు నమ్రతపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. గతంలోనే ఆస్పత్రికి సీజ్ చేయడంతోపాటు డాక్టర్ నమ్రత సభ్యత్వాన్ని ఎంసిఐ రద్దు చేయడంతో తన పేరుతో చికిత్స చేయకుండా అయింది. దీంతో ప్రముఖ వైద్యురాలికి తెలియకుండానే ఆమె లెటర్ హెడ్ ఉపయోగించుకునట్లు తెలిసింది. సృష్టి పేరుతో అక్రమాలకు పాల్పడిన నమ్రత కోట్లాది రూపాయలు సంపాదించినట్లు పోలీసులు తెలుసుకున్నారు. డబ్బులపై దృష్టి పెట్టిన పోలీసులు ఆస్తులు, బ్యాంక్ డిపాజిట్‌లపై ఆరా తీస్తున్నారు. ఆమె పేరు, సృష్టి పేరుతో ఏ బ్యాంక్‌లో ఖాతాలు ఉన్నాయో ఆరా తీస్తున్నారు. కొన్ని బ్యాంక్ ఖాతాలను గుర్తించిన పోలీసులు వాటిని ఫ్రీజ్ చేశారు. పోలీసుల గుర్తించిన బ్యాంక్ ఖాతాల్లో కోట్లాది రూపాయలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తన బ్యాంక్ ఖాతా నుంచి నమ్రత సంతోషి బ్యాంక్ ఖాతా, ఇతరుల బ్యాంక్ ఖాతాలకు డబ్బులు బదిలీ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# భారత్‌పై ట్రంప్ మరో పిడుగు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. రష్యానుంచి చమురుకొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 24 గంటల్లో అదనంగా మరిన్ని సుంకాలు విధిస్తానని చెప్పిన ఆయ న అదనంగా మరో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌పై అమెరికా ఇప్పటికే 25 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విష యం తెలిసిందే. తాజాగా విధించిన సుంకాలతో కలిపి భారత్‌నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల పై అమెరికా విధించే సుంకాలు 50 శాతానికి చేరుకున్నాయి. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆ ర్డర్‌పై ట్రంప్ సంతకాలు చేశారు. రష్యానుంచి ప్ర త్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తునందుకే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆ ర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగాఇప్పటికే విధించిన 25 శా తం సుంకాలు ఈ నెల 7నుంచి అమలులోకి రా నుండగా, తాజాగా విధించిన 25శాతం సుంకా లు ఆగస్టు 27నుంచి వర్తింపజేయనున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒకవేళ ఈసుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుం కాలు విధించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అ ధ్యక్షుడు సవరించవచ్చని వైట్‌హౌస్ ఒక ప్రకటన లో స్పష్టం చేసింది. దీంతో చైనా తర్వాత ఆసియా లో అత్యధిక సుంకాలు ఎదుర్కొంటున్న దేశంగా భారత్ నిలిచింది.
ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా 51 శాతం సుంకాలు విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30 శాతం, వియత్నాంపై !9, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ సుంకాలు విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ విధించారు.
తాజా పరిణామంపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోడీ మిత్రుడు ట్రంప్ భారత్‌పై మొత్తగా 50 శాతం సుంకాలు విధించారు. ట్రంప్ నిరంతరం తమ దేశంపై చర్యలు తీసుకొంటున్నా ప్రధాని మోడీ మాత్రం కనీసం ఆయన పేరును సైతం ప్రస్తావించడం లేదని మండిపడింది. ఇప్పటికైనా ప్రధాని ధైర్యం ప్రదర్శించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ 'ఎక్స్'లో పోస్టు చేసింది.

## సిఎం భాష మార్చుకోవాలి

చేస్తున్నారని ఆయన తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద ఉన్న ప్రాజెక్టును మేడిగడ్డ వరకు తీసుకుని వచ్చి లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆయన బిఆర్ఎస్‌ను విమర్శించారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ అనే పార్టీ ఉండదని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీయించిందని ఆయన కెసిఆర్‌ను విమర్శించారు. రాష్ట్ర సంపద లూటీ చేస్తుంటే కాంట్రాక్టర్ల విషయంలోగానీ భూముల విషయంలోగానీ ఇసుక మాఫియా విషయంలోగానీ ఏ విషయంలోనైనా తెలంగాణకు అన్యాయం చేసే పనులు ఎవరు చేసినా తాను బహిరంగంగా మాట్లాడుతానని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను సలహాలు మాత్రమే ఇస్తున్నానని విమర్శించడం లేదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పేదల పార్టీ అని ఐదేళ్ళు అధికారంలో ఉంటుందని ఆయన చెప్పారు. ఇదిలాఉండగా సోషల్ మీడియా ప్రతినిధులు బుధవారం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా తూర్పారపడుతూ విమర్శించిన సంగతి తెలిసిందే. దీనిపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ సోషల్ మీడియాను అగౌరపరచడం భావ్యం కాదన్నారు. రాజగోపాల్ రెడ్డి తమకు మద్దతునిచ్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌తో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశమై మంతనాలు జరిపారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన శివకుమార్‌తో బుధవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో రాజగోపాల్ రెడ్డి సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై వరుసగా విమర్శలు చేస్తున్న రాజగోపాల్ రెడ్డి డికె శివకుమార్‌తో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే వారివురి చర్చల అంశాలేవీ బయటకు రాలేదు.

## సిఎస్‌కు హక్కుల కమిషన్ నోటీసులు

ఆదేశించింది. 'ప్రీమియర్ షోకి పోలీసుల అనుమతి లేదని రిపోర్టులో వెల్లడించారు. అనుమతి లేకుంటే నటుడు, అభిమా నులు ఎందుకొచ్చారో తెలియదు. ముందే చర్యలు తీసుకుని ఉంటే తొక్కిసలాట జరిగేది కాదు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి 6 వారాల్లోపు మరో నివేదిక అందజేయాలి' అని సిఎస్‌ను ఆదేశించింది. నిష్పక్షపాతంగా దర్యాప్తు పూర్తి చేయాలని సిపికి సూచించింది.
గత ఏడాది డిసెంబర్ 4న రాత్రి పుష్ప-2 మూవీ ప్రీమియర్ షోను ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్యా థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే అదే సమయంలో థియేటర్ వద్దకు హీరో అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూడటానికి భారీగా అభిమానులు చేరారు. దీంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సినిమా చూడటానికి వచ్చిన రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై రేవతి కుటుంబానికి పుష్ప మూవీ టీమ్ పరిహారం అందజేసింది. గతంలో ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ అరెస్ట్ అయిన సంగతి విదితమే. అయితే తీవ్రంగా గాయపడిన రేవతి కుమారుడు శ్రీతేజ్ దాదాపు ఆరు నెలల పాటు చికిత్స పొంది హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. కాగా, శ్రీతేజ్ ఇప్పుడిప్పుడే గాయాల నుంచి కోలుకుంటున్నట్లు సమాచారం. ఈ ఘటన తర్వాత తెలంగాణ ప్రభుత్వం, సినిమా ఇండస్ట్రీ మధ్య అనేక అంశాలపై తీవ్రమైన చర్చలు జరగ్గా ప్రభు త్వం పలు కఠిన నిర్ణయాలు తీసుకున్న సంగతి విదితమే. అయితే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రభుత్వ తీరుపై మాత్రం జాతీయ మానవ హక్కుల కమిషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

## ఎయిర్ పోర్టులకు 'ఉగ్ర' ముప్పు



దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల భద్రతకు ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరిం చాయి. ఉగ్రవాద, సంఘ వ్యతిరేక శక్తులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఈ నేప థ్యంలో, అన్ని ఎయిర్ పోర్టుల్లో హైఅలర్ట్ ప్రకటిం చారు. ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 మధ్య విమానాశ్రయాలపై దాడులు జరిగే అవకాశం ఉంద ని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ క్రమంలో, కేంద్ర పౌర విమానయాన భద్రతా బ్యూరో అన్ని ఎయిర్ పోర్టులకు అడ్వైజరీ జారీ చేసింది. ఎయిర్ పోర్టుల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించింది. రన్ వేలు, హెలీప్యాడ్స్, ఫ్లయింగ్ స్కూల్స్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లలో భద్రత పెంచా లని సూచిం చింది.
ఈ క్రమంలో, విమానాశ్రయాల వద్ద భద్రతా సిబ్బంది అలర్ట్ అయింది. టెర్మినల్స్, పార్కింగ్ ఏరియా, పెరీమీటర్ జోన్ తదితర సున్నితమైన ప్రాంతాల్లో పెట్రో లింగ్‌ను పెంచారు. స్థానిక పోలీసుల సహకారంతో ఎయిర్ పోర్టులకు వెళ్లే మార్గాల్లో తనిఖీలు చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. విమానా శ్రయ సిబ్బంది, కాంట్రాక్టర్లు, విజిటర్స్ ను కూడా తనిఖీలు చేయాలని నిర్ణయిం చారు. ఇదే సమయంలో ప్రయాణి కులకు కూడా అధికారులు పలు సూచనలు చేశారు. అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కానీ, వస్తువులు కానీ కనిపిస్తే వెంటనే సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లాలని ప్రయాణికులకు సూచించారు. %కేంద్ర ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. తనిఖీలు ముమ్మరం చేశారు. రాను న్న కాలంలో సంఘ వ్యతిరేక శక్తులతో పాటు ఉగ్రమూకల దాడుల కొనసాగే ఆస్కారం ఉందంటూ కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీని పటిష్టం చేశారు. ఎయిర్‌పోర్టులో అణవణువు భద్రతాదళాల కనుసన్నల్లో ఉండే విధంగా ప్రణాళికా యుతమైన చర్యలకు అధికారులు శ్రీకారం చుట్టారు. సందర్శకుల తాకిడిని సైతం కట్టడి చేయనున్నారు.

## స్టేజీపై మాజీ హోంమంత్రికే అవమానమా : హరీష్ రావు



మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్టేజి పైన ఉన్న మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రోటోకాల్ పాటించడం లేదని మంత్రి శ్రీధర్ బాబుపై సీరియస్ అయ్యారని, అదే సమయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారన్నారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని హరీష్ రావు ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులువీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా హరీష్ రావు డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు, రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ ఎప్పుడు భయపడదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిత్యం నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని ఈ సందర్భంగా హరీష్ రావు తన ట్వీట్ లో స్పష్టం చేశారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



## 42% బీసీ రిజర్వేషన్లకై కాంగ్రెస్ పోరుబాటలో కాంగ్రెస్ నాయకులు



తొలి సమయం శ్రీరంగాపూర్ ఆగస్ట్ 6 ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరుగుతున్న బీసీ మహాధర్నాలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లేల చిన్నారెడ్డి గారి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ గారి ఆధ్వర్యంలో శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.రాజేంద్ర ప్రసాద్ యాదవ్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు బిసి 42% రిజర్వేషన్ సాధన కొరకు బిజేపి ప్రభుత్వంకు కనువిప్పు కలిగించేందుకు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరసన ధర్నాకు ముఖ్య అతిథులుగా జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గె గారు,జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ గారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి గారు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు మరియు మంత్రులు ఎంఎల్ఏలు పాల్గొంటున్నారు అని అన్నారు.ఈ ధర్నాలో శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు,కంబలాపురం మాజీ %ఎజూ్ష% ఎల్లాస్వామి, పెద్దమందడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటయ్య,శ్రీ రంగపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవింద్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాముడు, జిల్లా %ఎవఎఖు ఖఅఎ ఎశీఎఎబఅఅఎష్ఛ్అశీఅ% కన్వీనర్ %వా%. పురుషోత్తం, మండల కాంగ్రెస్ నాయకులు బహుజన రమేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

### భూ భారతి రెవెన్యూ దరఖాస్తుల పరిశీలన.

**- ఇనుగుర్తి మండల తాహసిల్దార్ కార్యాలయ సందర్శించిన మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ కే.అనిల్ కుమార్**




తొలి సమయంఇనుగుర్తి, ఆగష్టు,06:భూ భారతి రెవెన్యూ సదస్సు ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ కే.అనిల్ కుమార్ ఇనుగుర్తి మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన భూభారతి చట్టం ఏ విధంగా అమలు చేస్తున్నారు , రికార్డులో ఏ విధంగా నమోదు చేస్తున్నారు అనే ఉద్దేశంతో అన్ని మండలాల తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి తాహసిల్దార్ టీ.తరంగిణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే.బషీర్, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్లు భగవాన్,వినయ్,రజనీ కాంత్,స్నేహలత,రికార్డ్ అసిస్టెంట్లు రామ్ చంద్రు, సందీప్ లు పాల్గొన్నారు.

### ప్రజా యుద్ధ నౌక, విప్లవ వీరుడు గద్దర్ కు ఘనంగా నివాళులు



తొలి సమయం :ఇనుగుర్తి, ఆగష్టు 06ఇనుగుర్తి మండలం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న (108)ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.పాటకు పోరాటం నేర్పి తన గళంతో తూటగా మార్చి అన్యాయంపై ఎక్కుపెట్టిన తెలంగాణ సాంస్కృతిక శిఖరంగా ఎదిగిన గద్దర్ అన్న యాదిలో నివాళులు అర్పించారు తెలంగాణ ఉద్యమంలో గద్దర్ తన పాటలతో ఎంతోమంది కళాకారుల్లో ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారని గద్దర్ ను యాది చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘము సీనియర్ నాయకులు, ఇనుగుర్తి తాజా మాజీ సర్పంచ్ దార్ల రా%శీ%మూర్తి, బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,ఇనుగుర్తి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ఎంపిటిసి 1 పింగిలి రజిత శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం,గుజ్జునూరి బాబురావు, జి.వెంకన్న కే.వెంకన్న పప్పుల యాకయ్య, అంజి, రాము, రజినికాంత్, కృష్ణ, ఇస్తారీ, సాయిలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

### రొంపేడు పి హెచ్ సి పరిధిలో టిబి క్యాంప్ నిర్వహణ



తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 06.ఇల్లందు మండలం, రొంపెడు పి హెచ్ సి పరది లోని హనుమంతులపాడు గ్రామంలో టి .బి క్యాంపు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డా . కవిత మాట్లాడుతూ టి.బి లక్షణాలు ఉన్నవారికి తీసుకోవలసిన జాగ్రత్తలు ,మందులు వాడే విధానం గురించి క్లుప్తంగా వివరించారు .అనుమానం ఉన్న వారికి ఎక్స్ రే లు కూడా తీసినారు . స్ఫుటం పరీక్ష కు నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో. ఎం .ఎల్. హెచ్. పి అనిత , హెచ్.ఎస్ రాజు , ఎ.ఎన్. ఎం .జయ ,ఉమేష్ , కోటేశ్వరావు ఆశ వర్కర్లులు పాల్గొన్నారు.

## పొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పాత్ర మరవలేనిది - డాక్టర్ బి.ఆర్

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొత్త ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా నివాళులు.**

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న (108)**



**తొలి సమయం.ఇనుగుర్తి, ఆగష్టు 06:**ఇనుగుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న (108) ఆధ్వర్యంలో మహనీయులు అయినటువంటి తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరొందిన ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఆగష్టు 06,1934 అక్కంపేటలో జన్మి%శీ%చారని,తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి అజన్మ బ్రహ్మచారిగా చరిత్రలో నిలిచిపోయారని, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి సలహాదారునిగా మార్గదర్శి గా వెన్నంటూ నిలిచారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరచుగా చెప్పే జయశంకర్ గారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకముందే మరణించారని జయశంకర్ జ్ఞాపకార్థం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జయశంకర్ జిల్లాను ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘము సీనియర్ నాయకులు, ఇనుగుర్తి తాజా మాజీ సర్పంచ్ దార్ల రా%శీ%మూర్తి, బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,ఇనుగుర్తి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ఎంపిటిసి 1 పింగిలి రజిత శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం,గుజ్జునూరి బాబురావు, జి.వెంకన్న కే.వెంకన్న పప్పుల యాకయ్య, అంజి, రాము, రజినికాంత్, కృష్ణ, ఇస్తారీ, సాయిలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,బీ ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీలకు జనాభా గణనలో మతం కు ప్రత్యేక కాలం ఏర్పాటు



**దేశంలో ఆదివాసీలు నివసిస్తున్న 5,6షెడ్యూల్ ప్రాంతలపై కేంద్ర ప్రభుత్వం దాడి**

**ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు కేంద్రం నిర్వీర్యం చేస్తుంది**

**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 06.** భద్రాచలం మాజీ ఎంపీ టి ఏ జి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు . దేశంలో చేపట్టబోయే జన గణనలో ఆదివాసీలకు ప్రత్యేక కాలం ఏర్పాటు చేయాలనీ 5,6 షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఆపాలని, నిర్వీర్యం చేస్తున్న ఆదివాసీల చట్టాలు, హక్కుల రక్షణకు ఆదివాసీలు ఐక్యంగా ఉండి పోరాడాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి ఏ జి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు పిలుపు నిచ్చారు.ఇల్లందు లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభ ఇల్లందు మండల మహాసభ లో పాల్గొని జెండా ఆవిష్కరించి మహా సభ ప్రారంభించి , మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపొందించిన తర్వాత జన గణనలో ఆదివాసులపై మతాన్ని రుద్దారని అంతకుముందు ఆదివాసీలు ప్రత్యేకమైన మతమంటూ ఏమీ లేదని అన్నారు. ఆదివాసీలకు కేంద్ర నిర్వహించబోయే జన గణ మనలో వారికి మతం ప్రత్యేక కాలమును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మతాన్ని బలవంతంగా రుద్దువద్దని నిర్ణయించుకునే హక్కు ఆదివాసులకు కేటాయించాలని వారు కోరారు. భారత రాజ్యాంగం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు హక్కులు చట్టాలు ప్రాంతాల రక్షణకు స్వయం పాలన కల్పించాలని ఉద్దేశంతో 5, 6 షెడ్యూల్ ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ షెడ్యూల్ ప్రాంతాలలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ లేకుండా పోయిందని ఆదివాసీలను ఉంచడానికి కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి ని నమ్ముకున్న ఆదివాసులను అడవికి దూరం చేయవద్దని భారత దేశంలో స్వాతంత్ర ఉద్యమ కాలంలో అనేక పోరాటాల ద్వారా ఆదివాసీల హక్కులు చట్టాలు వచ్చాయని కార్పొరేట్ కంపెనీలకు అడ్డుగా ఉన్నాయని నెపంతో కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చడం కోసం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలను, హక్కులను తీసి వేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ ఆదివాసి విధానాలకు వ్యతిరేకంగా ఆదివాసీల ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ సభను ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, ప్రసంగించారు. అనంతరం ఇల్లందు మండల నూతన కమిటీని 9మంది ఆఫీస్ బేరర్స్ తో మొత్తం 23 మందితో నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మూతి రాజశేఖర్, కొడెం బోస్, ఉపాధ్యక్షులుగా చీమల రమణ, కల్తీ అన్నపూర్ణ, పూనెం భవానీ, సహాయ కార్యదర్శులు గా కొడెం రఘు, కోలా ప్రవీణ్, ముడిగే కృష్ణ కుమారి, కోశాధికారి గా వజ్జా సురేష్ ఎన్నికయ్యారు. ఈ సభలో కొడెం బోస్, వజ్జా సురేష్, మూతి రాజశేఖర్,అరేం శ్రీను, కమల,తాటి కుమారి, తోలేం కుమారి, పాయం నాగమ్మ, ఈసం లక్ష్మి, కొడెం బోస్, ముడిగే శ్రీకాంత్, మూతి జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు



తొలి సమయం, ఇల్లందు.గస్టు, 06.ఆచార్య జయశంకర్ సార్ సేవలు మరువలేనివి- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగల రాజేందర్ .ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా దిండి గల రాజేందర్ ఆఫీస్ నందు ఈ రోజు ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి దిండిగల రాజేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగల రాజేందర్ మాట్లాడుతూఉమ్మడి పాలనలో నాడు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన నష్టాలను కష్టాలను వివరిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను, ప్రజల్లో ఉద్యమ భావాజాలాన్ని ప్రొఫెసర్ జయశంకర్ సార్ రగిలించారని దిండిగల రాజేందర్ స్మరించుకున్నారు. జయశంకర్ సార్ స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించి మొక్కవోని దీక్షతో సాహసోపేత పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని దిండిగల రాజేందర్ అన్నారు. జయశంకర్ సార్ఆశించినట్టుగానే స్వయం పాలనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సబండవర్ణాల సంక్షేమానికి పాటుపడుతూ సకలజనుల అభ్యున్నతిని సాధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ కలను సాకారం చేస్తుందని దిండి గల రాజేందర్ అభిప్రాయపడ్డారు

ఈ కార్యక్రమంలో టి బి జి కె ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్,టి బి జి కె ఎస్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్,ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, సోషల్ మీడియా విభాగం మరియు యువజన నాయకులు గిన్నారపురాజేష్, ఇల్లందు పట్టణ నాయకులు నారపాక వసంతరావు, సామల రవితేజ,చాంద్ పాషా,ఇల్లందు పట్టణ యువజన నాయకులు, మునిగంటి శివ, లలిత్ కుమార్ పాసి,పాలడుగు రాజశేఖర్, రాములాల్ పాసి, కిషన్ పాసి, పరకపెల్లి రవి, బజారు సత్యనారాయణ, ఎస్కే ఇమ్రాన్, బొప్పి భాగ్యలక్ష్మి,కార్యకర్తలు పాల్గొన్నారు..

## బోనాల పండుగ సందర్భంగా టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

తొలి సమయం తొర్రూరు ఆగస్టు 6తొర్రూర్ లోని అన్నారం రోడ్డు నందు గల, ముత్యాలమ్మ గుడి వద్ద బోనాల పండగ సందర్భంగా అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా అన్నప్రసాద్ వితరణ చేయడం టీచర్స్ క్లబ్ గత ఐదు సంవత్సరాల నుండి ఆనవాయితీగా నిర్వహిస్తుందని , టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం టీచర్స్ క్లబ్ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తుందని, ఆషాడ మాసం మరియు శ్రావణమాసంలో బోనాల పండుగ



జరుపుకోవడం వల్ల ప్రజల్లో అంటువ్యాధులు రాకుండా అమ్మవారు కాపాడుతుందనీ ప్రజల నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్ కోశాధికారి తోట రమేష్, క్లబ్ డైరెక్టర్ చింత రామయ్య పాల్గొన్నారు

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 1 నుండి 9వ తేదీ వరకు గ్రూప్ మీటింగులు

తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 06.ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 1 నుండి 9వ తేదీ వరకు జిల్లాల్లో మండల కేంద్రాల్లో గ్రామ గ్రామాన సమావేశాలు గ్రూప్ మీటింగులు నిర్వహించాలని ఈరోజు ఇల్లందు మండలం నెహ్రూ నగర్ గ్రామంలో ముఖ్య నాయకులతో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఇల్లందు సబ్ డివిజన్ కార్యదర్శి భానోత్ రామ్ సింగ్, సనుప రాంబాబు మాట్లాడుతూ

ఆదివాసి గూడెంల లో ఉచితంగా విద్య. వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి.

షెడ్యూల్5 పిసా చట్టం 1/70 అటవీ హక్కుల చట్టం2006 లను పకడ్బందీగా అమలు చేయాలి.

పార్టీ పిలుపులో భాగంగా నెహ్రూ నగర్ లో ముఖ్య నాయకులు తో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చింది పేరుకే మాత్రమే ఆదివాసి దినోత్సవం జరపాలని ఆదివాసులకు అన్ని రకాలుగా అండగా



ఉంటామని ప్రభువాలు పలుకుతున్న ఈ పాలకవర్గాలు ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు ఈ దేశానికి మూలవాసులైన ఆదివాసుల సాంప్రదాయాలు సంస్కృతులు వేరుగా ఉంటాయి ఏళ్ల సంవత్సరాలుగా అడవుల్లో భయంకరమైన కూర మృగాల మధ్యన జీవనం కొనసాగిస్తూ కొండలు కోనలో పోడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసులకు అడవుల నుండి తెల్లగొట్టే కుట్రలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో46 రకాలుగా ఖనిజ సంపదలు ఉన్నాయి ఈ ఖనిజ సంపదను బడా వ్యాపారస్తులకు ,కార్పొరేట్ శక్తులు అంబానీ కి కట్టబెట్టే కోసం అడవుల నుండి వెళ్ళగొట్టే కుట్ర చేస్తుంది అందులో భాగమే ఆదివాసులకు అండగా ఉన్న నాయకులకు కేసులు పాలు చేస్తున్నారు జల్ జంగల్ జమీన్ నినాదంతో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అనునిత్యం ఆదివాసుల సమస్యలను పరిష్కరించడానికి పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు సన్న రాంబాబు. ఈసం రాధమ్మ. ఫుల్ సింగ్. చంటి. రాంబాబు. కవిత. రవి. కుమారి. లాలయ్య. తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42% కోటా కోసం ఢిల్లీ జంతర్ మంతర్

### కాంగ్రెస్ మహాధర్నాం పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

తొలి సమయం తొర్రూరు ఆగస్టు 6ఢిల్లీ జంతర్ మంతర్‌లో బీసీలకు న్యాయమైన 42% రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించబడింది. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వాన మేరకు ఈ ధర్నా చేపట్టబడింది.

ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై నాయకత్వం వహించారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, టీపీసీసీ ప్రముఖులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ మహాధర్నాలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కూడా పాల్గొని బీసీల హక్కుల సాధన కోసం తమ మద్దతును ప్రకటించారు..

యశస్విని రెడ్డి మాట్లాడుతూ..బీసీలకు న్యాయమైన 42% కోటా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబరుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించడమే కాకుండా,



దేశవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోంది. బీసీల హక్కులు రావాల్సింద" అని పేర్కొన్నారు.ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కుల కోసం రాజీ పడదని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని" హితవు పలికారు. ఈ ధర్నాలో తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, యువజన ప్రతినిధులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని "బీసీలకు 42% కోటా మా హక్కు బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కావాలి వంటి నినాదాలతో జంతర్ మంతర్ ప్రాంగణాన్ని మార్మోగించారు..

# ఝాన్సి రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

తొలి సమయం తొర్రూరు ఆగస్టు 6తొర్రురు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో రాయపర్తి మండలం మురిపిరాల గ్రామానికి చెందిన యాదవ కులస్తులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..

తమ గ్రామ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎటువంటి సహకారం లభించకపోవడం, పార్టీ నాయకుల నిర్లక్ష్యంతో గ్రామస్థులు నిరాశకు గురవ్వడం వంటి అంశాలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోనే తమ సమస్యలకు పరిష్కారం దొరకుతుందని నమ్మి ఈ యువకులు, రైతులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు..

ఝాన్సి రాజేందర్ రెడ్డి వారిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ, "తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రాజకీయ ప్రాతినిధ్యం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, బీసీల ఎదుగుదల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం లభిస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు పూర్తి న్యాయం జరుగుతుంది" అని హామీ ఇచ్చారు..

కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన యాదవ కులస్తులు



మాట్లాడుతూ, "మేము ఎన్నో సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి పని చేశాము. కానీ మాకు న్యాయం జరగలేదు. గ్రామ సమస్యలు ఎవరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుంది కాబట్టి మేము పార్టీ మారాలని నిర్ణయించుకున్నాము" అని తెలిపారు..

ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని కొత్తగా పార్టీలో చేరిన యాదవులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి యాత్రలో భాగస్వాములుగా మారిన వారికి పార్టీలో అన్ని రకాల అవకాశాలు కల్పిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో నమ్మకం పెరుగుతోందని, భవిష్యత్‌లో మరిన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తారని నేతలు ధీమా వ్యక్తం చేశారు..

## జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



తొలి సమయం, మహబూబాబాద్ ఆగస్టు 6:బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, హాజరయ్యారు, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ నరసింహస్వామి, ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ కిరణ్, డీవిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీహెచ్ఎస్ఓ మరియన్న, మత్స్య శాఖ అధికారి వీరన్న, మైనింగ్ అధికారి వెంకట రమణ, యూత్ వెల్ఫర్ అధికారిని జ్యోతి, సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మట్టి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు సీజ్ చేసిన తహసీల్దార్



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆగస్టు 6నరసరావుపేట నియోజకవర్గంఅశ్వరావుపేట మండలం
అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను అశ్వారావుపేట మండల తహసిల్దార్ రామకృష్ణ సీజ్ చేశారు.
పేరాయిగూడంకు మట్టి తరలిస్తున్నారన్న సమాచారంతో ఆయన ఈ చర్యలు తీసుకున్నారు.

## అయోధ్య మృతికి సంతాపం తెలిపిన సిపిఐ శ్రేణులు



తొలి సమయం, ఇల్లందు .ఆగస్టు, 06.సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బుల్లోజు అయోధ్య బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయనకు ఇల్లందుసిపిఐ పార్టీ శ్రేణులు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సారయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ అలుపెరగని పోరాటం చేసిన యోధుడని, మణుగూరు ప్రాంతానికి ఉద్యమాలు చేసిన వ్యక్తి అని, పినపాక నియోజకవర్గం లో సిపిఐ పార్టీని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించడంలో కీలక పాత్ర పోషించారని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కీలకపాత్ర పోషించారన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో అయోధ్య పాత్ర చిరస్మరణీయమన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజల కోసం శ్రమించారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని పేర్కొన్నారు. ఈ సంతాప సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య,, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కమటం చంద్రకళ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వలస లంబాడీల క్యాస్ట్ సర్టిఫికెట్స్ రద్దు చేయించిన ఆదివాసి సంక్షేమ పరిషత్..



తొలి సమయం ఆదిలాబాద్ ఆగస్టు 05: మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన 108 మంది లంబాడాలను క్యాస్ట్ సర్టిఫికెట్లు రద్దు చేయించి నట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు సెడ్మకి రామారావు ఓ ప్రకటన ద్వారా తెలియ జేసారు, గాదిగూడ మండల తహసీల్దారు కు మహారాష్ట్ర నుండి వలస వచ్చిన అదా రాలతో కూడిన డాక్యుమెంట్స్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వలస లంబాడాల క్యాస్ట్ రేషన్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వలస లంబాడీల క్యాస్ట్ మరియు రేషన్ కార్డు రద్దు చేయడల ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరిక చేసిందన్నారు, సానుకూలంగా స్పందించిన గాదిగూడ రెవెన్యూ అధికారులు ఆదారాలు ఉంటే తప్పకుండ క్యాస్ట్ సర్టిఫికెట్స్ రద్దు చేస్తామని అన్నాట్లు తెలియజేశారా అటునుంచి వచ్చిన లంబాడాలు ఆదివాసీలు కాదని,సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చేవరకు వలస లంబాడీల క్యాస్ట్ సర్టిఫికెట్స్ పై పరిశీలన చేసి దాదాపు 50శాతం లంబాడాల తొలిగించవచ్చును అనే అంచనాలు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు భీమ్రావు గౌరవ అధ్యక్షులు కుమ్రం జైతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు అర్కా ఉమేష్ ఆదివాసి సంక్షేమ పరిషత్తు జిల్లా నాయకులు మడవి బాపూరావు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు కుంరం శంకర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ గాదిగూడ మండల ప్రధాన కార్యదర్శి ఆర్క గోవింద్ గాదె గూడ మండల సహాయ కార్యదర్శి మరియు గాదిగూడ మండల వాసులు పాల్గొన్నారు

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద "మానుకోట కాంగ్రెస్ బీసీ వాయిస్"





తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ ఆగష్టు 6:బీసీ రిజర్వేషన్ 42 % డిల్లీ లో తెలంగాణ కాంగ్రెస్ మహా ధర్నా నిర్వహించింది సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు గౌడ్, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్సీ విజయ్ శాంతి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తో పాటుగా.. డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ఎంపీ భలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్, ఘనపురం అంజయ్య.గునుగంటి కమలాకర్, జిల్లా మండల నాయకులు సుమారు 100మంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో బుధవారం బోనాల పండుగను నిర్వహించారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా బోనం ఎత్తి పాల్గొన్నారు. పట్టణంలోని కురగాల మార్కెట్ సెంటర్ నుండి అభిమానులు ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై సారీ (ఊరేగింపు) చేస్తూ, మహిళలతో కలిసి ర్యాలీగా బయలుదేరిన ఝాన్సి రాజేందర్ రెడ్డి. ప్రత్యేక పూజలతో తొర్రూరు ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించారు.

ఈ ఊరేగింపులో వాయిద్యాల మేళంతో, డోలు, తాశా మేళాలతో వాతావరణం సందడిగా మారింది. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో నృత్యాలు చేస్తూ, కళకళలాడేలా వేడుకలను మరింత భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. ఊరేగింపులో యువత, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. అమ్మవారికి బోనం సమర్పించడం అనేది మన ఆధ్యాత్మికత, భక్తి భావనకు అద్దం పడుతుంది. ప్రజల సుఖసంతోషాల కోసం, గ్రామాలలో శాంతి, ఐక్యత నెలకొలిపేందుకు అమ్మవారి ఆశీస్సులు కోరుకుంటున్నాను. మహిళలతో కలిసి సంప్రదాయాన్ని కొనసాగించడం ఎంతో గర్వకారణం అని అన్నారు..

బోనాల పండుగను రాష్ట్రపర్వంగా ప్రకటించి, మహిళల పాత్రకు మరింత గౌరవం కల్పించినది కాంగ్రెస్ పార్టీ పాలనలోనే జరిగింది

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో తొర్రూరు పట్టణం భక్తిశ్రద్ధలతో మార్మోగింది..

## సీ పీ ఐ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య చారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.తుమ్మల



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 6సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు లిబొల్లోజు అయోధ్య చారి బుధవారం ఉదయం సూర్యాపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తుమ్మల అన్నారు.పినపాక నియోజకవర్గం మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివి వారి మృతి సిపిఐ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటు నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్య వారు ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

## బీసీ రిజర్వేషన్ల సాధన మహా-ధర్నా లో పాల్గొన్న నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు - గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్




తొలి సమయం, నెల్లికుదురు, ఆగస్టు 6బీసీ రిజర్వేషన్ల సాధన కోసం నేడు ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా జంతర్ మంతర్ వద్ద మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ గారు మహబూబాబాద్ శాసన సభ సభ్యులు భుక్య మురళి నాయక్ గారి ఆదేశాలతో నెల్లికుదుర్ మండలం నుండి మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గారు మరియు బంజర గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెోజు అనిల్ గారు ధర్నాలో పాల్గొన్నారు.

## బీసీ ధర్నాలో సందేశాత్మక పాటతో ఆకట్టుకున్న ఎమ్మెల్యే జారె



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆగస్టు 6బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీ లో జరుగుతున్న మహా ధర్నాలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన సందేశాత్మక పాటను ఆలపించి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# మలిదశ తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమ సాంస్కృతిక దీపం

### సామాజిక అధ్యయనం వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య..




తొలి సమయం మహబూబాబాద్ ఆగష్టు6:మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సాంస్కృతిక దీపం గద్దర్ అని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్లమెంట్ రామయ్య అన్నారు. జిల్లా కేంద్రం లోని నలంద డిగ్రీ కళాశాలలో సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి మరియు తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్నంది రామయ్య మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ తన గలం ద్వారా నిజాం నిరంకుశత్వం పై గళం ఎత్తిన నేపథ్యాన్ని మరిచి పోలేనిది అన్నారు. అదేవిధంగా కారుడు భూస్వామ్య వ్యతిరేక పోరాటల్లో ఆయన పాటమలుపు తో కూడిన చైతన్యం అన్నారు ప్రజలను ఎప్పటికప్పుడు తన పాటల ద్వారా రచనల ద్వారా నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేశారన్నారు గద్దర్ ను రాజకీయాలకు అతీతంగా అందరికి స్ఫూర్తి గా నిలిచారు అన్నారు తెలంగాణా చరిత్ర లో గద్దర్ ఒక పేజీ అన్నారు ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ.. ఆచార్య జయశంకర్ ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణా కు జరిగే అన్యాయం గురించి అనేక రచనలు పుస్తకాలు రాసారన్నారు. రాష్ట్ర సాధన రథ సారధిగా జీవితాన్ని అంకితం చేసిన తెలంగాణా సిద్ధాంతం కర్త అన్నారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై కృష్ణ ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ కేబుల్ శంకర్ మెడికల్ ఇంచార్జ్ కృష్ణారావు అధ్యాపకులు ప్రసాద్ రేణుక ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 6 ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించరు మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు,ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ -

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 6తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగ గిరిజనుల సాంస్కృతిక వైభవానికి ప్రతీక..



### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్..

తొలి సమయం, మహబూబాబాద్ ఆగస్టు6:తీజ్ పండుగ గిరిజనుల సాంస్కృతిక వైభవానికి ప్రతిక అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన తీజ్ పండుగ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారుగిరిజనుల సంప్రదాయ వేడుక, గిరిజన యువతులు ఇష్టంగా జరుపుకొనే తీజ్ పండగలో గిరిజన సంప్రదాయ నృత్యం చేశారు. సత్యవతి రాథోడ్ తో పాటు రాష్ట్ర బిఆర్ఎస్ యువజన నాయకులు గూగులోత్ శ్రీరామ్ నాయక్, ఇతర నేతలు పాల్గొన్నారు.సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... యువతులు తమ కోరిక నెరవేరాలని 9 రోజుల పాటు గోధుమ విత్తనాలు నారుగా పెంచి, భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేసి కుటుంబంతో సరదాగా చేసుకునే బతుకమ్మ పండగ ఇది అన్నారు

శ్రావణ మాసంలో గిరిజనులు తమ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఈ పండగ జరుపుకుంటారని అన్నారు గిరిజనులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేతలు,గిరిజన నాయకులు తదితరులు

# డాఫోడిల్స్ పాఠశాలలో సైబర్ నేరాలపై షీ టీమ్ అవగాహన సదస్సు







**నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి**

**విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలి**

**నర్సంపేట షీ టీమ్ ఎస్సై స్వాతి**

**విద్య తోపాటు ఇలాంటి కార్యక్రమాలు**

**నిర్వాహించిన డాఫోడిల్స్ పాఠశాల చెర్మన్**

**చింతల నరేందర్ కు ఎస్సై స్వాతి అభినందనలు**

తొలిసమయం నర్సంపేట విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలనిమహిళల పై జరిగే నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని నర్సంపేట షీ టీమ్ ఎస్సై స్వాతి అన్నారు. బుధువారం నర్సంపేట పట్టణ కేంద్రం లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలోనీ చెర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో
తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతిని డాఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా షీ టీమ్ ఎస్సై స్వాతి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ జయంతి సందర్భంగా పాఠశాలలో
సైబర్ నేరాలపై మోటివేషన్ తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్సై స్వాతి మాట్లాడుతూ... సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ కు తక్షణమే100,లేదా 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు మొబైల్ వినియోగాన్ని ఎంత తక్కువ వినియోగిస్తే అంత మంచిదన్నారు. చదువుకునే వయసులో ఇతర వ్యాపకాలు పెట్టుకోకుండా ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని గమనించాలన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల కోసం పడుతున్న శ్రమను గుర్తించి, ఉన్నత లక్షంతో ముందుకు సాగాలనీ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు విద్య తోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వాహించిన పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ కు ఎస్సై స్వాతి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ లు షీ టీమ్ సిబ్బంది, పాఠశాల సెక్రటరీ సాయి కీర్తనరోహిత్ ,డీన్ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ షాక్.. యూపీఐ సేవలపై ఛార్జీలు..!

?దేశవ్యాప్తంగా యూపీఐ ద్వారా పెద్ద ఎత్తున చెల్లింపులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ సేవ ఉచితంగా ఉంది. ఎటువంటి ఛార్జీలు వసూల్ చేయడం లేదు. కానీ ఆర్బీఐ గవర్నర్ ఈ చెల్లింపు వ్యవస్థ గురించి సంచలన ప్రకటన చేశారు. ఈ ప్రకటన యూపీఐ యూజర్లకు బిగ్ షాక్ అని చెప్పవచ్చు.ప్రస్తుతం ఎక్కడ చూసిన డిజిటల్ చెల్లింపులే. కూరగాయల నుంచి పెద్ద పెద్ద షాపుల వరకు అంతటా యూపీఐ పేమెంట్సే. యూపీఐ భారతీయుల జీవితంలో ఒక భాగంగా మారింది. ఇప్పటివరకు యూపీఐ చెల్లింపులకు ఎటువంటి ఛార్జీలు లేవు. దీంతో ప్రతి ఒక్కరు దీనిని వాడుతున్నారు. కానీ భవిష్యత్‌లో ఫ్రీగా ఉండకపోవచ్చు. దీనికి సంబంధించి ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్ర కీలక వ్యాఖ్యలు చేశారు. %ఖూ×% సేవలు ఎల్లప్పుడూ ఉచితంగా ఉండదని అన్నారు. ఈ డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నడపడంలో కొంత ఖర్చు ఉంటుందని.. ఈ ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ద్రవ్య విధాన కమిటీ సమావేశం తర్వాత జరిగిన సమావేశంలో ఆర్బీఐ గవర్నర్ ఈ ప్రకటన చేశారు. యూపీఐ వ్యవస్థ స్థిరంగా ఉండాలంటే కొన్ని ఛార్జీలను భరించాలని అన్నారు. కాగా ప్రస్తుతం బ్యాంకులు, థర్డ్ పార్టీ యాప్స్‌కు కేంద్రం సబ్సిడీ ఇస్తుంది. అంటే ఇక్కడ ఎవరో ఒక్కరు ఖర్చును భరిస్తున్నారని సంజయ్ మల్హోత్ర




అన్నారు. కానీ ఆదాయం ఆశించకుండా ఏ సంస్థ అయినా ముందుకు సాగడం కష్టమని.. కస్టమర్లు కొంత భారం భరించాల్సి ఉంటుందని గతంలోనే గవర్నర్ అభిప్రాయపడ్డారు. వెంటనే కాకున్నా.. భవిష్యత్తులో యూపీఐ సేవలకు ఛార్జీలు ఉంటాయని నొక్కి చెప్పారు. ఇప్పటికే ఐసీఐసీఐ యూపీఐ సేవలపై ఛార్జీలు విధించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు లావాదేవీ ఆధారంగా అగ్రిగేటర్‌ల నుంచి ఛార్జ్ వసూలు చేస్తుంది. 100 రూపాయలకు 2 పైసల వరకు ఈ ఛార్జ్ ఉంటుందని తెలుస్తోంది. లావాదేవీకి గరిష్టంగా 6 రూపాయలు ఉండనుంది. ఐసీఐసీలో ఎస్క్రో ఖాతా లేని వారికి.. లావాదేవీకి గరిష్టంగా రూ.10 ఛార్జ్ చేయనుంది. వ్యాపారికి ఐసీఐసీఐ బ్యాంక్‌లో ఖాతా ఉండి, లావాదేవీ దాని నుండే జరిగితే ఎటువంటి ఛార్జీలు ఉండవు

## మీ ఇంట్లో గ్యాస్ సిలిండర్ ఎక్కువ రోజులు రావాలా? అద్భుతమైన ట్రిక్!

గ్యాస్ సిలిండర్ అనేది ఈరోజుల్లో ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి వంట గ్యాస్ సిలిండర్ ఉండాలని, కట్టెల పొయ్యిపై వండకూడదనే ఉద్దేశంతో ఉజ్వల స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే ప్రస్తుతం దేశంలో అందరి ఇళ్లలో గ్యాస్ సిలిండర్‌లే ఉన్నాయి. అయితే గ్యాస్ సిలిండర్‌ను ఇష్టానుసారంగా వాడితే గ్యాస్ త్వరగా అయిపోయే అవకాశం ఉంది. కొన్ని ట్రిక్స్ పాటిస్తే గ్యాస్‌ను ఎక్కువ రోజులు వచ్చేలా చేసుకోవచ్చు. అదేలాగో చూద్దాం.
బర్నర్: చాలా మంది వంట చేసేటప్పుడు బర్నర్‌ను మొత్తం పైకి తిప్పే అలవాటు ఉంటుంది. దీని వల్ల మీ ఎల్పీజీ గ్యాస్ త్వరగా అయిపోయే అవకాశం ఉంటుంది. అందుకే మీరు ఏదైనా వేడి చేయాలనుకున్నా, వంట చేయాలనుకున్నా పాత్ర కింది భాగంలో మంట ఉండేలా బర్నర్ ను తిప్పుకుంటే సరిపోతుంది. దీని వల్ల ఎల్పీజీ సిలిండర్ ఎక్కువ రోజులు రావడంతో పాటు మీ వంటగదిలో మరింత వేడి లేకుండా ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.స్టవ్ బర్నర్ శుభ్రం ఉంచుకోవడం: అలాగే మీ స్టవ్ బర్నర్‌ను శుభ్రంగా ఉంచుకోవడం కూడా ముఖ్యమే. ఎప్పటికప్పుడు బర్నర్‌ను శుభ్రం ఉంచుకోవడం వల్ల కూడా గ్యాస్ ఎక్కువ రోజులు వచ్చే అవకాశం ఉంది. ఇందు కోసం మీ గ్యాస్ మంట రంగును గమనిస్తే తెలిసిపోతుంది. గ్యాస్ మంట నీలం రంగు వచ్చినట్లయితే మీ బర్నర్ సరిగ్గా ఉందని అర్థం. అలా కాకుండా ఎరుపు/పసుపు/నారింజ రంగు మంట వస్తే మీ బర్నర్ శుభ్రంగా లేదని అర్థం చేసుకోవాలి. అంటే గ్యాస్ పూర్తిగా ఉపయోగించడం వల్ల మంట అలా నీలం రంగు కాకుండా వస్తుంది. గోరువెచ్చని నీరు, స్క్రబ్ బ్రష్ ఉపయోగించి బర్నర్‌ను శుభ్రం చేసుకోవాలి. అయినా కూడా అలాగే ఉంటే రిపేరు చేయించడం మంచిది.ఎక్కువ నీరు: చాలా మంది వంట చేసేటప్పుడు నీరు లేదా పదార్థాల పరిమాణాన్ని కొలవరు. నీరు ఎక్కువగా ఉంటే అది ఆవిరి అయ్యే వరకు వంటగ్యాస్ వినియోగించాల్సి వస్తుంది. ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే గ్యాస్ ఎక్కువ రోజుల వచ్చేలా చేసుకోవచ్చు.పాత్రలు తడిగా ఉంచడం: వంట చేసే ముందు వంట పాత్రలు బర్నర్‌పై ఉంచేటప్పుడు ఆ పాత్రలు పొడిగా ఉండాలి. తడిగా ఉంటే ఆవిరి కావడానికి సమయం పట్టే అవకాశం ఉంది. దీని వల్ల కొంత గ్యాస్ వెస్ట్ అవుతుంది. చిన్ననీటి బిందువులను కలిగి ఉన్న పాత్రలు నీటిని ఆవిరి చేయడానికి ఎక్కువ గ్యాస్ వినియోగించాల్సి వస్తుంది. పాన్ వేడెక్కిన తర్వాత మీరు మంటను తగ్గించి కూడా గ్యాస్‌ను ఆదా చేసుకోవచ్చు. అధిక మంట పెట్టడం వల్ల కూడా గ్యాస్ ఎక్కువా తీసుకుంటుంది.
ు వాహనంపై చలాన్లు ఉన్నాయా? సగం డబ్బులు మాఫీ!
ప్రెషర్ కుక్కర్: ప్రెషర్ కుక్కర్‌ని ఉపయోగించండం వల్ల కూడా గ్యాస్ ను ఆదా చేయవచ్చు. ఓపెన్-పాన్‌ల వంటతో పోలిస్తే ఒత్తిడితో కూడిన ఆవిరి ఆహారాన్ని వేగంగా వండుతుంది. దీని వల్ల కూడా గ్యాస్ ఆదా అవుతుంది.గ్యాస్ లీక్: సాధారణంగా కొన్ని సిలిండర్‌లో అప్పుడప్పుడు సిన్నగా గ్యాస్ లీక్ అవుతుంటుంది. గ్యాస్ రెగ్యులేటర్, పైపు, బర్నర్‌ను చెక్ చేసుకోవాలి. మీ స్టవ్‌లో గ్యాస్ లైన్ దెబ్బతిని వుంటే వంట చేయనప్పుడు కూడా గ్యాస్ వృధా అవుతుంది. దీని వల్ల ప్రమాదం జరిగే అవకాశం కూడా ఉంటుంది.
నానబెట్టడం: వండడానికి ముందు బియ్యం, పప్పులు నానబెట్టాలి. అలా నానబెట్టి వండితే అన్నీ చాలా త్వరగా ఉడుకుతాయి. దీంతో సిలిండర్‌ను ఆదా అవుతుంది.
ఫ్రిజ్‌లో ఉన్న పదార్థాలు: మనకు ఉన్న పెద్ద అలవాటు ఏంటంటే ప్రతిదాన్ని ఫ్రిజ్‌లో పెడుతుంటాము. ఉదా: పాలు వంట చేసేటప్పుడు ఇలా వంటకు కావాల్సిన వస్తువులు ఫ్రిజ్ లో ఉంటే ముందుగా బయటకు తీయాలి. ఎందుకంటే అది కూలింగ్ తగ్గిపోయే వరకు సమయం పడుతుంది. అంటే వేడెక్కడానికి కొంత సమయం తీసుకుంటుంది. ఇది గ్యాస్ అయిపోవడానికి ఓ కారణమే.

## సంపర్క్ అభియాన్ కార్యక్రమం

## జెపి సీనియర్ నాయకులు దేశెట్టి వెంకట్ నారాయణ



తొలి సమయం పెద్ద వంగర ఆగస్టు 6 పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలోని 222 బూత్ లో మోడీ11 సంవత్సరాల పాలన గురించి మరియు చేసిన అభివృద్ధిని చూసి రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించవలసింది గ్రామస్తులకు కోరడం జరిగింది బిజెపి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపారు కావున రానున్న సంస్థ గత ఎన్నికలలో బిజెపి నియమించిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు పలు అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న దేశ ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ద్వారా వచ్చే నిధులతో ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాల గురించి గ్రామ అభివృద్ధి క్రమం కార్యక్రమాల గురించి గ్రామంలోని ప్రజలకు చెబుతూ రానున్న ఎలక్షన్ లో బిజెపి పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడి ముఖేష్ గౌడ్ బూత్ అధ్యక్షులు దేశెట్టి నారాయణ రాపోలు అన్వేష్ పాల్గొనడం జరిగింది

## తండ్రికి తలకొరివి పెట్టిన తనయ...



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 6 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసుజాతనగర్ మండలం రామవరం పట్టణం లోని, టూ ఇంక్లైన్ ఏరియా నివాసి అయిన కోలపురి తులసి రామ్ వయసు 62 మంగళవారం ఉదయం చాతి నొప్పితో స్థానిక ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. వైద్యుల సలహా మేరకు ఖమ్మం దవాఖానకు వెళ్ళమని సూచించారు. మార్గం మధ్యలో హాట్ స్ట్రోక్ తోకన్నుమూశారు. ఇతని ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమార్తె అయినా, ప్రవళిక తన తండ్రికి తల కొరివి పెట్టి తండ్రి ఋణం తీర్చుకుంది. పలువురు అభ్యంతరం వ్యక్తం చేసిన పెద్దల సలహా మేరకు, తలకొరివి పెట్టడానికి సిద్ధపడింది. ఆడపిల్ల అయినా మగ పిల్లవాడు అయినా ఇరువురు ఒక్కటే అనే సమానత్వాన్ని, ధైర్యాన్ని చాటింది. మగవారికి ఏమాత్రం తీసుపోనీ విదంగా, తన త్యాగాన్ని పలువురు అభినందించారు.

## MRPS జాతీయ నేత

## గుండెపాక ఉప్పలయ్య మృతి.





తొలి సమయం నెల్లికుదురు, ఆగస్టు 6.నెల్లికుదురు వాసి MRPS ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తనదైన శైలిలో ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గుండెవాక ఉప్పలయ్య ఈ రోజు తెల్లవారు జామున అనారోగ్యంతో మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన మండల నాయకులు జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ బిర్రు యాకయ్య, మండల అధ్యక్షులు తుళ్ళ వెంకన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కడారి ఐలయ్య, బొల్లం ఎల్లయ్య, జిల్లా నాయకులు మంద రమేష్, మండల ఉపాధ్యక్షులు హెచ్ అశోక్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు హెచ్ రవి, మండల మచ్చ కిరణ్ తదితరులు పాల్గొన్నారు